keratam.in
# కేరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
www.digital.keratam.in
శనివారం, 18 నవంబర్ 2023


## మోసగించడంలో
# కేసీఆర్ దిట్ట

- ప్రచారంలో మహిళలు,యువత..
- ఉద్యోగాలివ్వమంటే..బార్లకు బానిసలను చేసిండు..
- కాంగ్రెస్ ను గెలిపించి స్వేచ్ఛగా జీవించండి..
- ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య

5






## ఈ ఏడాదిలోనే..
# 72,812 మందికి
## వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు..

4

అభివృద్ధికే అడుగులు నేర్పిన రేగా కాంతారావు సారథ్యంలో మణుగూరు సిగలో ఎన్నో అభివృద్ధి మణిహారాలు వచ్చి చేరారు. అందులో ప్రధానంగా రేగా కాంతారావుకు మానసపుత్రికగా వందపడకల ఆస్పత్రి నిలిచిందనడంలో అతిశయోక్తికాదు. నాడు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా.. తేలు కుట్టినా.. పాము కరిచినా.. అర్ధరాత్రి ప్రమాదానికి గురైనా ప్రాణం మీదకు వచ్చేది.. నెలలు నిండిన ఎందరో ఆదివాసీ మహిళల అవస్థలు పడ్డ రోజులు చూశాం.. కానీ ఇప్పుడు ఎక్కడ ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా కుయ్.. కుయ్ మంటూ అంబులెన్సులు వచ్చి.. సురక్షితంగా వంద పడకల ఆస్పత్రికి తీసుకువచ్చి అధునాతన వైద్యం అందుతోంది. అనునిత్యం ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. అనేక అనారోగ్య సమస్యల కారణంతో తన కుటుంబ సభ్యులు దూరమైనప్పుడు అనుభవించిన బాధను పినపాక నియోజకవర్గంలో ఏ ఒక్కరూ పడకూడదన్న సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా వంద పడకల ఆస్పత్రిని అధునాతన హంగులతో రూ.35కోట్ల వ్యయంతో నిర్మించి నేడు మన్యం బిడ్డలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ ఏడాది కాలంలోనే దాదాపు 72,812 మందికి వైద్య సేవలు అందించారంటే ఏ స్థాయిలో వంద పడకల ఆస్పత్రి వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయో అర్థం చేసుకోవచ్చు.



# ప్రతి ఇంటికి పెద్దకొడుకు వీరన్న..

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిస్తేనే భద్రాచల ప్రాంతం అభివృద్ధి
- అభివృద్ధికి నోచుకోకుండా చేసిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ పాలన అంతానికి తొలి అడుగు రామయ్య సాక్షిగా పడాలి..
- కాంగ్రెస్, టిడిపి, సీపీఐ, టిజేఎస్ మిత్రపక్ష కూటమి నాయకుల ధ్వజం
- కూనవరం రోడ్డులోని నందమూరి తారకరామారావు విగ్రహం దగ్గర నుంచి ప్రచారాన్ని ప్రారంభం
- 146,147,148,149 పోలింగ్ బూత్ ఏరియాలలో ఇంటింటికీ ఆరు గ్యారెంటీల వివరణ



**భద్రాచలం, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్దకొడుకు పొదెం వీరన్న అని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిస్తేనే భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధికి నోచుకోకుండా చేసిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ పాలన అంతానికి తొలి అడుగు రామయ్య సాక్షిగా పడాలని కాంగ్రెస్, టిడిపి, సీపీఐ, టిజేఎస్ మిత్రపక్ష కూటమి నాయకులు స్పష్టం చేశారు. పొదెం వీరన్న ఆంధ్రలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచల ప్రాంతం అభివృద్ధి చేయమని సీఎంని అసెంబ్లీ సాక్షిగా కోరారని, కానీ ఆ దిశగా ఈరోజు వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని, ఐదు పంచాయతీలు తీసుకురావడం మాట దేవుడెరుగు, ఉన్న ఒక్క పంచాయతీని మూడు ముక్కలు చేస్తూ జీవో తీసుకొచ్చారని, ఇదేనా భద్రాచలంకి మీరు చేసే అభివృద్ధి బీఆర్ఎస్ నాయకులారా అని ప్రశ్నించారు. ఈ బీఆర్ఎస్ నాయకులు మాయమాటలు చెప్పే ఓట్లు వేయవద్దని, భద్రాచల ప్రజల సమస్యలపై పట్టింపు లేని పట్టణ బీఆర్ఎస్ పార్టీ మాకు వద్దని, ప్రజా సమస్యలను తీర్చగల కాంగ్రెస్ పార్టీ ముద్దు అని ప్రజలు అంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, టిడిపి, సీపీఐ, తెలంగాణ జన సమితి మిత్రపక్ష కూటమి నాయకుల నేతృత్వంలో కూనవరం రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం దగ్గర నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. 146, 147, 148, 149 పోలింగ్ బూత్ ఏరియాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతినగర్ ఏరియాలోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార పార్టీ ఇచ్చే కోట్ల రూపాయలకు ఆశపడి జిల్లాలో ప్రతి ఒక్క శాసనసభ్యుడు అధికార పార్టీకి అమ్ముడు పోతే.. మనం వేసిన ఓటుకి విలువ ఇచ్చి, ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీర్చడానికి పొదెం వీరయ్య ప్రభుత్వంతో పోరాడాడు తప్పించి వాళ్ళు ఇచ్చే కోట్ల రూపాయలకు ఏనాడు అమ్ముడు పోలేదని తెలిపారు. నీతిగా నిజాయితీగా నిలబడి ప్రజల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనను గెలిపించుకోవడం ద్వారా భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని ఎన్నికల ప్రచారంలో నాయకులు ప్రజలకు వివరించారు. భద్రాచల ప్రాంతానికి డంపింగ్ యార్డ్ కూడా స్థలం లేక ఇక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆంధ్రాలోకి వెళ్లిన ఆ ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్‌ని అసెంబ్లీ సాక్షిగా ఇక్కడ శాసనసభ్యుడిగా పొదెం వీరయ్య ఎన్నోమార్లు అడిగాడు. అదే అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి ఎందుకు ప్రయత్నిస్తానని చెప్పి ఇప్పటికీ నాలుగేళ్లు అవుతుంది. వీరి స్వార్థ ప్రయోజనాల కోసం పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులను కలుస్తున్నారు కానీ, భద్రాచల ప్రాంత అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తిరిగి తీసుకువచ్చేందుకు మాత్రం వీలు నోర్లు తెరవడం లేదు.. కాళ్లు కదప లేదు. పైగా ఇక్కడి ప్రజల అభిప్రాయం కానీ, ఇక్కడి శాసనసభ్యుడి అభిప్రాయం కానీ తీసుకోకుండా, ఒకటే పంచాయతీగా ఉన్న భద్రాచలం ప్రాంతాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ అసెంబ్లీ సాక్షిగా జీవోని తీసుకొచ్చారు. భద్రాచలం విషయంలో మేము చేసింది చట్టం,మేము చెప్పింది న్యాయమంటూ ఈ బీఆర్ఎస్ నాయకుల వైఖరి ఈ నిర్ణయంతో బయటపడింది. ఇప్పటికైనా భద్రాచలం ప్రజలు ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు నడుం బిగించాలి. భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పేందుకు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని నిలదీసి నిలబడిన పొదెం వీరయ్య ఎన్నికల గుర్తు హస్తం గుర్తు పై ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి. బీఆర్ఎస్ పాలన అంతానికి తొలి అడుగు భద్రాచలం నియోజకవర్గం నుంచి వెయ్యాలని కోరుకుంటున్నామని ప్రజలకు వివరించారు.

ఈ ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, చాలా రాజారాం, ఎస్.కె అజీమ్, తాళ్లూరి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, భూక్య వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాగం సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు బొంత రమణ, రూపా దేవి, టిడిపి మహిళా నాయకులు అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి

**సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు**



**భద్రాచలం, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం నియోజకవర్గం ప్రజా సమస్యలపై పోరాడి అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి నిజాయితీ రాజకీయాలను బ్రతికించాలని సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు కోరారు. భద్రాచలం పట్టణంలో సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ సిపిఐ ఎం ప్రజాప్రతినిధులు ఉన్న కాలంలో భద్రాచలం సమగ్ర అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. డబ్బు మద్యం పంచి గెలవాలని చూసే బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఏమాత్రం సేవ చేయమని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై సిపిఐఎం అభ్యర్థులు అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిరదీసి అభివృద్ధికి నిధులు సాధించారని అన్నారు. అసెంబ్లీలో ఎర్రజెండా లేని లోటు స్పష్టంగా కనబడుతుందని ప్రజా సమస్యలపై ఏమాత్రం చర్చ జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే నవ యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించడం ద్వారా భద్రాచలం అభివృద్ధికి బాటలు వెయ్యాలని కోరారు. కుంజ బుజ్జి సున్నం రాజయ్య పోరాట వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన పుల్లయ్య నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ జీవనజ్యోతి పుణ్యవతి వనమ్మ అజయ్ కుమార్ వెంకటేశ్వర్లు రవణమ్మ సౌదామని తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి 'ఓక్రిడ్జ్' స్కూల్లో ఎస్ డీ జీ సమ్మిట్

**హైదరాబాద్, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బాచుపల్లి స్కూల్‌లో మొట్టమొదటి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ సమ్మిట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సమ్మిట్ ను విద్యార్థులు ఇషాంక, శశాంక్ ప్రారంభించారు. వీరిద్దరూ జూలైలో న్యూయార్క్‌లో జరిగిన ఎన్ఏఈ – యునిసెఫ్ సమ్మిట్ 2023కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ బాచుపల్లిలో ఈ సమ్మిట్‌ను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మా నిబద్ధతకు, సానుకూల మార్పును సృష్టించే యువకుల శక్తిపై మా నమ్మకానికి నిదర్శనమన్నారు. అర్ధవంతమైన సంభాషణలో పాల్గొనడానికి, సహకారాన్ని పెంపొందించు కోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు. 2015లో ఐక్యరాజ్య సమితి ఆమోదించిన ఎస్ డీ జీ అందరికీ స్థిరమైన, సమానమైన భవిష్యత్తును సృష్టించే లక్ష్యంతో 17 లక్ష్యాలతో ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఈ లక్ష్యాల గురించి తెలుసుకోవడానికి, నైపుణ్యం, జ్ఞానం పెంపొందించుకోవడానికి ఈ సమ్మిట్ వేదికను అందించిందని తెలి పారు. ఈ సందర్భంగా ఇషాంక్ మాట్లాడుతూ ఎన్ఏఈ – యునిసెఫ్ సమ్మిట్ తరువాత మా అభ్యాస అనుభవాలను పంచుకోవడం హ్యాపీగా ఉందన్నారు. ఈ సందర్భంగా యునిసెఫ్ అంబాసిడర్ శశాంక్ మాట్లాడుతూ ఎన్ఏఈ – యునిసెఫ్ సమ్మిట్ తర్వాత మా అభ్యాసన అనుభవాలను వ్యాప్తి చేయాలని భావించినప్పుడు చిన్న సమావేశాన్ని నిర్వహించాలన్నది మా ప్రాథమిక ప్రణాళిక అన్నారు. దీనిని ఇప్పుడు ఎస్ డీ జీ సమ్మిట్ 2023 మొదటి ఎడిషన్ అని పిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్‌లో సోషల్ ఇంపాక్ట్, ఛారిటబుల్ గివింగ్ సీనియర్ ప్రోగ్రామ్ లీడ్ లెస్లీ విలియమ్స్ అబుదాబి నుంచి వర్చువల్‌గా మాట్లాడుతూ విద్య పట్ల మా నిబద్ధతకు ఇది ఒక తార్కాణమన్నారు.

# కారు స్పీడు..

# రేగా జోరు..



## ఆళ్లపల్లిలో ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం..

- మేళతాళాలు.. పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజానీకం
- కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి..
- ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు..
- మీరే నా బలం.. బలగం..
- ప్రతి పేద కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ భరోసా
- పేదల దేవుడు సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**ఆళ్లపల్లి,నవంబర్17(కెరటం ప్రతినిధి)**

ఎన్నికల ప్రచారంలో రేగా జోరుతో కారు స్పీడుగా దూసుకెళ్తోంది. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆళ్లపల్లి మండలంలోని రాయపాడు, పెద్ద వెంకటాపురం, ముత్తారం, అనంతోగు, రామనుజగూడెం, పెద్దూరు, రాఘవాపురం తదితర గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఏ గ్రామానికి వెళ్లినా.. రేగాకు మేళతాళాలు.. పూలవర్షంతో ప్రజానీకం స్వాగతం పలికారు. తొలిత రాయపాడులోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేసి పేదల పాలిట దేవుడిగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా ఇబ్బంది పడ్డారని, వారిని నమ్మితే గోసపడతామని.. మోసపోతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్న సీఎం కేసీఆర్‌కి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ రూపొందించిన బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సకల జనుల సంక్షేమ యోగ్యంగా ఉందన్నారు. అదేవిధంగా ఈ నెల 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందన్నారు. అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. మ్యానిఫెస్టో లో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, పెరిగిన పెన్షన్, ఉచిత ఇన్సూరెన్స్, రూ.400కే సిలిండర్ ఇలా అనేక పథకాలను పొందుపరిచామన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్లు విధులలో సిసి రోడ్లు ఇంటింటికి త్రాగునీరు 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు దళిత బంధు రైతు బీమా ఇలా అనేక పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచానన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు స్థానం లేదన్నారు.








## హైదరాబాదులో 19న చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్

**హైదరాబాద్, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ (వక్రీభవన లోపాలు) పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో చిల్డ్రన్స్ ఐ కేర్ వీక్‌లో భాగంగా ఈనెల 19వ తేదీ ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లోని కల్లం అంజి రెడ్డి క్యాంపస్ దగ్గర చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్ నిర్వహించనున్నట్లు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ, హైదరాబాద్) పీడియాట్రిక్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రోహన్ నలవాడే తెలిపారు.

అంధత్వానికి ప్రధాన కారణంగా ఉద్భవిస్తున్న ఈ రిఫ్రాక్టివ్ ఎర్రర్ ను ప్రముఖంగా చెప్పవచ్చున్నారు. 20 శాతం దృష్టి లోపం ఉన్న వ్యక్తులు అడ్రస్ చేయని రిఫ్రాక్టివ్ ఎర్రర్ తో పోరాడుతున్నారని తెలిపారు. ఈ ఆందోళనకర గణాంకం తక్షణ దృష్టిని కోరుతుందన్నారు. 2050 నాటికి ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది (5 బిలియన్లు) ప్రభావితమవుతారని అంచనాలు సూచిస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చైల్డ్ సైట్ ఇన్‌స్టిట్యూట్ హెడ్ డాక్టర్ రమేష్ కేకున్నయ మాట్లాడుతూ మయోపియా ఉన్న పిల్లలకు రెటీనా డిటాచ్‌మెంట్, గ్లాకోమా, కంటిశుక్లం ఇతర కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ అన్నారు. ఈ కంటి లోపాలు కొన్ని తీవ్రంగా ఉంటాయన్నారు. పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సు కుటుంబాలు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అన్నారు.




# ఈ ఏడాదిలోనే.. 72,812 మంది

## వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు..

అభివృద్ధికే అడుగులు నేర్పిన రేగా కాంతారావు సారధ్యంలో మణుగూరు సిగలో ఎన్నో అభివృద్ధి మణిహారాలు వచ్చి చేరారు. అందులో ప్రధానంగా రేగా కాంతారావుకు మానసపుత్రికగా వందపడకల ఆస్పత్రి నిలిచిందనడంలో అతిశయోక్తికాదు. నాడు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా.. తేలు కుట్టినా.. పాము కరిచినా.. అర్ధరాత్రి ప్రమాదానికి గురైనా ప్రాణం మీదకు వచ్చేది.. నెలలు నిండిన ఎందరో ఆదివాసీ మహిళల అవస్థలు పడ్డ రోజులు చూశాం.. కానీ ఇప్పుడు ఎక్కడ ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా కుయ్.. కుయ్ మంటూ అంబులెన్సులు వచ్చి.. సురక్షితంగా వంద పడకల ఆస్పత్రికి తీసుకువచ్చి అధునాతన వైద్యం అందుతోంది. అనునిత్యం ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. అనేక అనారోగ్య సమస్యల కారణంతో తన కుటుంబ సభ్యులు దూరమైనప్పుడు అనుభవించిన బాధను పినపాక నియోజకవర్గంలో ఏ ఒక్కరూ పడకూడదన్న సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా వంద పడకల ఆస్పత్రిని అధునాతన హంగులతో రూ.35కోట్ల వ్యయంతో నిర్మించి నేడు మన్యం బిడ్డలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ ఏడాది కాలంలోనే దాదాపు 72,812 మందికి వైద్య సేవలు అందించారంటే ఏ స్థాయిలో వంద పడకల ఆస్పత్రి వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయో అర్థం చేసుకోవచ్చు.

- సామాన్యులకు కలికీతురాయిలా వంద పడకల ఆస్పత్రి..
- రేగా కృషితో రూ.35కోట్లతో మణుగూరులో ఏర్పాటు..
- నాడు అనారోగ్యంతో కునారిల్లిన మన్యం బిడ్డలు..
- నేడు ఏ చిన్న సమస్య వచ్చినా అందుబాటులో అధునాతన వైద్యం
- ఆస్పత్రిలో చేరి వైద్యం పొందిన వారు 9540మంది..
- మేజర్ ఆపరేషన్లు.. 398.. మైనర్ ఆపరేషన్లు.. 1978
- రికార్డు స్థాయిలో 73,730 మందికి ల్యాబ్ పరీక్షలు
- నిత్యం అందుబాటులో 13 మంది వైద్య బృందం..
- తాను అనుభవించిన బాధ మరొకరికి రాకూడదనే ప్రత్యేక శ్రద్ధ
- మన్యం వాసుల కష్టాలు తీర్చిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

మెడికల్ హబ్‌గా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు హైదరాబాద్ లాంటి మహానగరాలకే పరిమితమైన ప్రయివేటు, కార్పొరేట్ వైద్యం నేడు మణుగూరు కేంద్రంగా వంద పడకల ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారు. అనేకమంది రోగులు ప్రతిరోజు మెరుగైన వైద్య సేవల కోసం ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, హైదరాబాద్ వంటి నగరాలకు తరలిపోయే పరిస్థితి నుండి ఇపుడు మణుగూరులోని వైద్య సౌకర్యాల కోసం వంద పడకల ఆస్పత్రికి వస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎలాంటి వైద్యం అవసరమైనా మణుగూరు కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడింది. ఒకప్పుడు ఖమ్మం ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో ఖమ్మంతో పోల్చితే పినపాక నియోజకవర్గం పూర్తి ఏజెన్సీ కావడంతో వైద్య సేవల్లో అంతగా పురోగతి కనిపించేది కాదు. కానీ పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృషితో గిరిజనులకు మెరుగైన, నాణ్యమైన అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రూ.35కోట్ల వ్యయంతో వంద పడకల ఆస్పత్రిని నిర్మించి ప్రయివేటు ఆస్పత్రులకు ధీటుగా నిత్యం 12



**అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు..**

మారుమూలన ఉన్న పినపాక నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి పోయింది. స్వరాష్ట్రం సాధించుకున్న నాటి నుంచి పినపాక నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సారధ్యంలో అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. సీఎం కేసీఆర్‌తో ఉన్న అత్యంత సాన్నిహిత్యంతో ఐదేండ్లలో నియోజకవర్గం నలుదిక్కులా అభివృద్ధి పరుగులు పెట్టించారనడంలో అతిశయోక్తి లేదు. వందల కోట్ల రూపాయలను పినపాక నియోజక వర్గానికి తీసుకు వచ్చి.. అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపి మన్యం బిడ్డల ఆశాదీపంగా నిలిచారు రేగా కాంతారావు. మన్యం వాసులకు కలికీతురాయిలా రూ.35కోట్లతో వంద పడకల ఆస్పత్రిని నిర్మించి వేలాది మందికి ఆరోగ్యాన్ని అందిస్తున్నారు. ఏడాది కాలంలో ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో దాదాపు 72,812 మందికి వైద్య సేవలు అందించారంటే మామూలు విషయం కాదు. అంతేకాదు ఆస్పత్రిలో చేరి వైద్యం పొందిన వారు 9,540మంది కాగా, మేజర్ ఆపరేషన్లు.. 398.. మైనర్ ఆపరేషన్లు.. 1978 వరకు జరిగాయి. రికార్డు స్థాయిలో 73,730 మందికి ల్యాబ్ పరీక్షలు ఇక్కడ చేశారు. యుఎస్‌జీ స్కానింగ్‌లు 2293 కాగా, సీఈజీలు 1498 వరకు తీశారు. ఈ ఆస్పత్రిలో నిత్యం అందుబాటులో 12 నుంచి 15 మంది వైద్య బృందం 24గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ మన్యం వాసులకు ఆరోగ్యాన్ని అందిస్తున్నారు. అన్ని రకాల వైద్య సేవలతో పాటు అన్ని రకాల వైద్య పరీక్ష కేంద్రాలు, డయాలసిస్, రక్తనిధి, మార్చురీ, ఆక్సిజన్ ప్లాంట్‌తో పాటు అధునాతన పరికరాలతో ఆపరేషన్ థియేటర్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి.



**మెడికల్ హబ్‌గా మణుగూరు..**

ఏజెన్సీ కేంద్రంగా విరాజిల్లుతున్న మణుగూరు ప్రస్తుతం







నుంచి 15 మంది నిష్ణాతులైన వైద్య బృందం వైద్య సేవలు అందిస్తున్నారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు 24 గంటల పాటు వైద్య, నిపుణులు అందుబాటులో ఉన్నారు. ఏజెన్సీలోని గిరిజనులకు అందని ద్రాక్షలా మారిన కార్పొరేట్ ప్రయివేటు వైద్యం నేడు అందరికీ అందుబాటులోకి రావడం ప్రజలకు అత్యవసర సేవల్లో ప్రాణహాని కలుగకుండా ఉండేలా అన్ని రకాల వైద్యం అందిస్తున్నారు.

**అనునిత్యం నిరంతర నిఘా..**

తాను పడ్డ బాధలు మరొకరు పడకూడదనే దృఢ సంకల్పంతో ఏజెన్సీ వాసులు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వంద పడకల ఆస్పత్రిపై పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అనునిత్యం నిరంత నిఘా ఉంచేవారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆరా తీసేవారు. అంతేకాదు తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ నెలలో కనీసం నాలుగైదు సార్లు ఆస్పత్రిని సందర్శించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఆస్పత్రి సిబ్బందితో సంప్రదించి ఆస్పత్రికి కావాల్సిన సదుపాయాలపై చర్చించేవారు. ఇలా వంద పడకల ఆస్పత్రిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి ఖమ్మం, కొత్తగూడెం, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా పినపాక నియోజకవర్గ ప్రజలకు అధునిక వైద్య సదుపాయాలు అందిస్తున్నారు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు.

**సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా తీర్చిదిద్దేలా..**

మణుగూరులో ఏర్పాటు చేసిన వంద పడకల ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుండడంతో పాటుగా రాబోవు కాలంలో ఈ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు. ప్రస్తుతం నడుస్తున్న సేవలు మరింత మెరుగు పరుస్తూనే.. ఇంకా అవసరం ఉన్న సేవలను సైతం అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నారు. మరోసారి పినపాక ప్రజలు వంద పడకల ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నారు.







## నేను అనుభవించిన బాధ మరొకరు పడకూడదనే..

గతంలో మా కుటుంబలోనే అనేక మంది చనిపోవడంతో ఆ బాధను నేను చూశాను. ఆ బాధ ఏ కుటుంబంలోనూ ఉండకూడదనే మణుగూరులో ఒక ఆస్పత్రిని ఉండాలని బలంగా నిర్ణయించుకున్నా. ప్రజలు ఆశీర్వదించి గెలిపించడంతో వంద పడకల ఆస్పత్రిని నిర్మించుకున్నాం. అద్భుతంగా ఆస్పత్రిని తయారు చేసి అనేక రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చాం. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా.. ఇదే ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చుకుని సుదూర ప్రాంతాలకు బాధలు లేకుండా తయారు చేస్తాను.

రేగా కాంతారావు, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే

---

# మోసగించడంలో కేసీఆర్ దిట్ట

- ప్రచారంలో మహిళలు,యువత..
- ఉద్యోగాలివ్వమంటే..బార్లకు బానిసలను చేసిండు..
- కాంగ్రెస్ ను గెలిపించి స్వేచ్ఛగా జీవించండి..
- ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య



**ఇల్లందు,నవంబర్17(కెరటం ప్రతినిధి**

ప్రజలను నమ్మించి మోసం చేయడంలో సీఎం కేసీఆర్ ముందున్నారని ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని గార్ల మండలంలో పర్యటించారు. ఈ ప్రచారానికి పెద్ద ఎత్తున మహిళలు,యువత పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ బిడ్డల బతుకులు మారుతాయి అని 1200 మంది ఆత్మ బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సోనియాగాంధీ కృషి చేస్తే బంగారు తెలంగాణ అంటూ మాయమాటలు చెప్పి అప్పుల తెలంగాణగా మార్చాడని విమర్శించారు.పోడు భూములకు పట్టాలు,దళితులకు మూడెకరాల భూమి వంటి హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,లేనిపక్షంలో నిరుద్యోగభృతి అందజేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి వాటిని విస్మరించారని విమర్శించారు.రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగ సమస్యతో యువకులు వేలాదిగా చనిపోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోవడంలేదని అవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్రం సాధించి పదేళ్లు గడిచిన తెలంగాణ బిడ్డల బతుకులు మారడం లేదన్నారు.వేల కుటుంబాలు రోడ్డున పడుతుంటే కల్వకుంట్ల కుటుంబం మాత్రం ఐదుగురికి క్యాబినెట్ ఉద్యోగాలు ఇచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు.రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే మరోవైపు నియోజకవర్గస్థాయిలో ప్రజాప్రతినిధులు దోపిడీ చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు.అవినీతి,అరాచక పాలనకు పులిస్టాప్ పెట్టే సమయం ఆసన్నమైందని ఈ ఎన్నికల్లో రాష్ట్రం తో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ప్రజా క్షేత్రంలో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షులు రామారావు,సొసైటీ చైర్మన్ దుర్గాప్రసాద్, జడ్పిటిసి ఝాన్సీ, సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మటన్ కొట్టి.. పండ్లు అమ్మి..

## మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కృష్ణ దంపతుల వినూత్న ప్రచారం..

- ఆరో వార్డు కాపు కృష్ణ, సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ
- వనమా గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం





**కొత్తగూడెం, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

మున్సిపాలిటీ 6వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వ రరావు విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు తిరుగుతూ వనమా చేసిన అభివృద్ధిని వివరిస్తూ తిరిగి వనమనే మళ్లీ గెలిపించుకోవాలని ఓటర్లను చైర్ పర్సన్ దంపతులు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మటన్ షాప్‌లో మటన్ కొట్టి ఓట్లను అభ్యర్థించిన కొత్తగూడెం పట్టణ ప్రథమ పౌరురాలు.. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ రామవ రంను ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు ఎంతో కృషితో వార్డులను ఎంతగానో అభివృద్ధి చేశారని, ప్రతి లైన్‌కి సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, కంటి ముందే అభివృద్ధి కనిపిస్తుందని, ఇంటి ముందు ఉండే అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కొత్తగూడెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం కొరకు మూడువేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆరో వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, పార్కులు పార్కులు జిమ్ములతో పట్టణం అభివృద్ధి చెందుతుందని వారన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్రను సృష్టిస్తారని,, వనమా వెంకటేశ్వర్ రావు గెలిచి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తారని వారు అన్నారు. కొత్తగూడెం పట్టణం సుందరీకరణలో భాగంగా మూడువేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని, దాన్లో భాగంగానే రామవరం ఎంతగానో అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వనమా వెంకటేశ్వర రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆరో వార్డులో మెజార్టీ ఎక్కువ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని, వనమా వెంకటేశ్వరరావు గెలుపుకి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు మైనార్టీ నాయకులు కాజా, వార్డు పెద్దలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# బానిసలుగా ఉందమో... పాలకులమవుదామో తేల్చుకోవాలి

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

ప్రజల సమస్యల కోసం గొంతెత్తే బీఎస్పీని గెలిపించుకుంటామని ఎన్నికల ప్రచారంలో ప్రజలే చెప్తున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు.ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండల పరిధిలోని చాతకొండ,హమాలీ కాలనీ, డ్రైవర్స్ కాలనీ,లోతు వాగులో పర్యటించారు. ప్రచారానికి బీఎస్పీ అభ్యర్థి కామేష్ వస్తున్నాడు అని తెలుసుకొని ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పదవులకు,డబ్బులకు ఏ రోజు తాను ఆశపడలేదని కేవలం ప్రజలు బాగుంటే చాలనుకొని రాజకీయం చేశానని ఉద్విగ్నంగా అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకు తన విలువైన 15 సంవత్సరాల జీవితాన్ని ఫణంగా పెట్టానని అన్నారు అండబలం,ఆర్థిక బలం,అధికార బలం లేకుండానే ముందుకు సాగుతున్నానని భవిష్యత్తులో కూడా సాగుతానని హామీ ఇచ్చారు.డబ్బు సంచులు,నోట్ల కట్టలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో రాజకీయం చేయాలంటే డబ్బు ఉండాలంటే తాను నమ్మను అన్నారు ప్రజల దీవెనలు ఆశీస్సులు,ఉన్నంతకాలం ఎన్నేళ్లయినా రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు.జనరల్ స్థానంలో దళితుడైన తాను పోటీ చేయడాన్ని రాజకీయ పార్టీలు ద్వేషిస్తున్నాయని,తన పోటీని జీర్ణించుకోలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్రవర్ణ అహంకారం ఒకవైపు పోటీ చేస్తుందని, గిరిజనులు, దళితులు, బీసీలు, మైనార్టీలు బీఎస్పివైపే ఉన్నారన్నారు. వీరందరి మద్దతుతో తాను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవబోతున్నానని తన గెలుపును ఎవరు అడ్డుకో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహా దారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి చెనిగరపు నిరంజన్ కుమార్, గుగులోత్ రాహుల్, పోలే కనకరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.





# ఇల్లందులో బీజేపీ జెండా ఎగురవేయాలి

### బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్

**ఇల్లందు, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

ఇల్లందులో బీజేపీ జెండా ఎగురవేయాలని, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ అన్నారు. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి అభ్యర్థి రవీందర్ నాయక్ గెలుపునకు జరుగుతున్న ఎన్నికల ప్రచార వివరాలను అడిగి తెలుసుకొని, దిశా నిర్దేశం చేశారు. అనంతరం పట్టణ బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులను కార్యకర్తలను కలుసుకొని ప్రచారం జరుగుతున్న తీరును తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన విజయలక్ష్మి దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రవీందర్ నాయక్‌తో పాట,అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ గోపికృష్ణ, పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రనాయక్, మహేష్, మాధవ్, అసెంబ్లీ విస్తారక్ లాలూ నాయక్ ఇటీవల బీజేపీ పార్టీలో చేరిన విజయలక్ష్మి, హతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# కొత్తగూడెంలో లక్కినేని విస్తృత ప్రచారం..

### పాల్గొన్న బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగాకిరణ్

**కొత్తగూడెం, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ నిన్న కొత్తగూడెంలోని చిన్న బజార్, పెద్ద బజార్‌లలో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగాకిరణ్ బిజెపి, జనసేన నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతూ.. గాజు గ్లాస్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో సురేందర్ రావుని గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, జనసేన కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నరేంద్ర బాబు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షు లు లక్ష్మణ్ అగర్వాల్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస్, లక్ష్మీదే విపల్లి మండల ప్రధాన కార్యదర్శి గాంధీ,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

